
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం 5
శ్రీ సత్యసాయి
గురువారం 10 జూలై 2025

# కూడేరులో వైభవంగా శ్రీ షిరిడి సాయి బాబా గురు పౌర్ణమి వేడుకలు





- గురు పౌర్ణమి వేడుకను ఘనంగా నిర్వహిస్తున్న ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి
- దత్తాత్రేయ రూపంలో భక్తులు దర్శన మిచ్చిన శ్రీ శిరిడి సాయిబాబా
- శ్రీషిరిడి సాయిబాబా ను స్మరించినచో సకల పాపాలు తోలుగును
- రథోత్సవంలో ఘనంగా పురవీధుల గుండా కదిలిన బ్రహ్మాండ నాయకుడు
- భక్తి మార్గంలో దైవ సన్నిధికి చేరడమే లక్ష్యం ఆలయ ట్రస్ట్ ట్రస్ట్ చైర్మన్

కూడేరు, జూలై 9 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు బుధవారం 9-7-2025 తేదీ నుండి మూడు రోజులు పాటు నిర్వహించే శ్రీ షిరిడి సాయిబాబా "గురు పౌర్ణమి" వేడుకను ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి షిరిడి సాయిబాబా ఆలయం నందు బుధవారం రోజున బాబాకు ప్రత్యేక హెూమం, అభిషేకాలు, నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూజ పుష్పాలతో స్వామివారిని అలంకరించి గురు పౌర్ణమి పూజా కార్యక్రమాలు, మరియు బాబా రథోత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ గురుపౌర్ణమి వేడుకను ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి బుధవారం రోజు నుండే బాబా పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ షిరిడి సాయిబాబా గురు పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం రోజున సాయంకాలం బాబా రథోత్సవ కార్యక్రమాన్ని ఆలయం నుండి భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు మరియు తప్పెట్లు మంగళ వాయిద్యాలు నడుమ అంగరంగ వైభవంగా పురవీధుల గుండా కదులుతూ రథోత్సవంలో భక్తులకు దత్తాత్రే రూపంలో బాబా దర్శనమిచ్చారు. ఈ గురు పౌర్ణమి వేడుక రథోత్సవం పూజ కార్యక్రమంలో యందు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ప్రధానంగా గురువారం రోజున షిరిడి సాయిబాబా ఆలయం నందు విశిష్ట పూజా కార్యక్రమాలతో గురు దీక్షలో శ్రీ షిరిడి సాయిబాబా భక్తులకు దర్శన ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా షిరిడి సాయిబాబా ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ షిరిడి సాయిబాబా కు గురు పౌర్ణమి పవిత్రమైన దినం కావడంతో భక్తిశ్రద్ధల నడుమ స్వామివారికి ఆలయం నందు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆమె అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సర్వ పాపాలు తోలుగునని ఆమె అన్నారు. మనం ఎంత దూరంలో ఉన్నా దేవునికి సేవ చేయాలనా దృడ సంకల్పమే , మనిషిని భక్తి మార్గంలో శ్రీ బాబా సన్నిధికి (దైవ సన్నిధికి ) నడిపిస్తుందని ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో షిరిడి సాయిబాబా సేవిస్తే సకల పాపాలు, కష్టాలు తొలగిపోయి ప్రశాంతత చేకూరుతుందని ఎక్కడున్నా షిరిడి సాయిబాబా నామస్మరణే లక్ష్మమని ప్రజలంతా భక్తి మార్గంలో నడవడమే దైవ సంకల్పమని ఆమె అన్నారు. పవిత్రమైన ఈ గురు పౌర్ణమికి శ్రీ షిరిడి సాయిబాబా దర్శన నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి తరలి వచ్చిన బక్కాదులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా (విద్యుత్, త్రాగునీరు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ రజిత రెడ్డి తెలియజేశారు. శ్రీ షిరిడి సాయిబాబా సంకల్పంతో భక్తులకు సేవ చేసే భాగ్యం కలిగించాడని అందుకు శ్రీ షిరిడి సాయిబాబా కు ఎంతో రుణపడి ఉంటామని ఆమె అన్నారు. అందులో భాగంగా భక్తులకు సేవ చేయడమే తమ ప్రథమ కర్తవ్యంమని ఆలయ ట్రస్ట్ చైర్మన్ రజిత రెడ్డి అన్నారు. శ్రీ షిరిడి సాయిబాబా నమ్మిన భక్తులకు సకల కష్టాలు తొలగిపోతాయని ఆరోగ్య ఐశ్వర్యాలను అందించగ దైవం ఒక్క శిరిడి సాయిబాబానే నని ఆమె అన్నారు.



## ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాదయాత్ర

ధర్మవరం, జూలై 9 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మూడు రోజుల పాదయాత్ర చేపడుతున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. 2024 జూన్ 4న ధర్మవరం శాసనసభ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఘన విజయం సాధించి, ఆపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సత్యకుమార్ యాదవ్ పాలనకు ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా, మంత్రి ప్రజల మధ్య నడుస్తూ, ప్రతి గుండెను తడుతూ, ప్రతి సమస్యను వింటూ మూడు రోజుల పాదయాత్ర నిర్వహించబోతున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. హరీష్ బాబు వివరణ ప్రకారం, ఈ పాదయాత్ర జూలై 11వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు తిక్కస్వామి నగర్‌లోని శివాలయం వద్ద నుంచి ప్రారంభమవుతుంది. శుక్రవారం, శనివారం, ఆదివారంయమూడు రోజుల పాటు పట్టణంలోని పలు వార్డుల్లో మంత్రి స్వయంగా పాదయాత్ర చేస్తూ ప్రజలను కలిసి, వారి అభిప్రాయాలను స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇప్పటికే ప్రారంభమైన ప్రాజెక్టులు, అలాగే రాబోయే ప్రణాళికలపై ప్రజలకు వివరాలు అందజేయనున్నారని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, పరిష్కారానికి



తగిన చర్యలు తీసుకోవడమే ఈ పాదయాత్ర లక్ష్యమని చెప్పారు.

ఈ సందర్భంగా సందర్శించబోయే వార్డులు:

ధర్మవరం అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమైందన్న విశ్వాసంతో ప్రతి వీధిని, ప్రతి ఇంటిని తన సొంతంగా భావిస్తూ మంత్రి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకోనున్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నామని, మీ సమస్యను నేరుగా మంత్రివారికి తెలియజేసే ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని హరీష్ బాబు కోరారు

## పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

అనంతపురం, జూలై 9 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 11వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూలై 4వ తేదీ నుండి పదవ తేదీ వరకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర సమితి పిలుపుమేరకు కార్యక్రమాలు విజయవంతం చేసుకుని ఈ నెల 11వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా అనంతపురం నగరంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు, డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ పూర్తి చేసుకున్న వారి సర్టిఫికెట్లు కళాశాల వారు ఇవ్వకుండా మాకు ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ డబ్బులు పడలేదు అవి పడితేనే




మీకు సర్టిఫికెట్లు అందజేస్తామని కళాశాల యాజమాన్యులు తెలియజేస్తున్నారు.. కళాశాలల్లో నడుపుకోవాలన్నా కూడా పాఠాలు చెప్పే అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలి అలా ఉన్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ నగర అధ్యక్షులు మంజునాథ్ కోశాధికారి నాని సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు సాయి బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు

## పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్, దాతల సహకారంతో వాటర్ ప్లాంట్ ప్రారంభం

అనంతపురం, జూలై 9 (అనంత ప్రభ)

గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం అటు ఉంచితే.. అంతటా వినాశనం సృష్టించారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ మండలం పూలకుంట గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టపాసులు కాలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలు అమలుపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్ల పెంపుపై గ్రామంలో అన్నిచోట్ల మంచి స్పందన కనిపించింది. గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు బీసి, ఎస్సీ కాలనీలను సందర్శించారు. బీసీ కాలనీలో సిసి రోడ్లు వేయాలని ఎమ్మెల్యే సునీతకు విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్మించిన సిసి రోడ్డు మధ్యలో ప్రస్తుత పంచాయతీ సర్పంచ్ పైప్ లైన్స్ కోసం తవ్వి సరిగా ప్యాచ్ వర్క్ చేయకుండా ఉన్న రోడ్డును ధ్వంసం చేసినట్లు స్థానికులు వాపోయారు. అలాగే గ్రామంలో త్రాగునీటి సమస్య పరిస్కారం కోసం విద్యుత్ లైన్ ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి... వారం రోజుల్లోపు సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ఇటీవల అనారోగ్యంతో అక్కుల రెడ్డి అనే టీడీపీ నాయకుడు మరణించగా వారి ఇంటికి వెళ్లి అతని భార్య వెంకటలక్ష్మిని పరామర్శించారు. అనంతరం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ మరియు చియ్యేడు సాయినాథ్ రెడ్డి ఇతర దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రక్షిత త్రాగునీటి ప్లాంట్ ను గ్రామస్థులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి కనీసం గ్రామాల్లో మౌలిక వసతులు గురించి కూడా పట్టించుకోలేదన్నారు. తాము మొదలు పెట్టిన పనులను కూడా ఆపేసి ప్రజలను తీవ్ర



ఇబ్బందులకు గురిచేశారన్నారు. కమీషన్లు ఇస్తేనే పనులు చేస్తామన్నట్టుగా వారి పాలన సాగిందన్నారు. ఏడాది కాలంలోనే రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు వేయాల్సి ఉందన్నారు ఇప్పటికే సంక్షేమ పథకాలు అన్ని అమలు చేస్తున్నామని ఇదే నెలలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20వేల రూపాయలు

ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా ఉంటుందని చెప్పారు. ఏడాది పాలనపై ప్రజల్లో పూర్తిస్థాయిలో హర్షం వ్యక్తమవుతోందని.. రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్య తీర్చడంతో పాటు పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

## సమ్మె బాటాలో బ్యాంకు ఉద్యోగస్తులు

అనంతపురం, జూలై 9 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు టవర్ క్లాక్ నందు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయలు ప్రకారం ఉద్యోగ, కార్మిక వ్యతిరేక నిర్ణయాలనునిరసిస్తూ దేశ వ్యాప్త సమ్మెకు మద్దతుగా బ్యాంకు ఉద్యోగుల సామాన్వాయ సంఘం ఆధ్వర్యంలో బుధువారం 9-2-2025 స్థానిక క్లాక్ టవర్ బైబ్ (ఏ.ఐ.బి.ఈ.ఏ. )కెనరా బ్యాంకు వద్ద నిరసన తెలుపుతూ బ్యాంక్ ఉద్యోగులయూనియన్ సంఘాల నాయకులమద్దతుగా కలసి ర్యాలీగా మున్సిపల్ ఆఫీన్ వరకు చేరుకుని వివిధ కేంద్ర కార్మిక సంఘాలనాయకులు నిరసన తెలపడం జరిగింది.

ఈ కార్యాక్రమున్ని ఉద్దేశించి ఏ.ఐ .బి.ఈ ఏ అనంతపురం బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ సంఘం జిల్లాకమిటీ అధ్యక్షుడు. .శంకర్ మాట్లాడు అయిబ్(ఏ.ఐ బి.ఈ.ఏ) పలుమార్లు కార్మికుల సంఘాల మేరకు జాతీయ స్థాయిలో బ్యాంక్ ఉద్యోగులు అందురు, తమ విధులను బహిష్కరించుకొని సమ్మెబాటాలో పాల్గోనడం జరిగిందని, అలాగే కేంద్ర కార్మిక చట్టాల మార్పును వ్యతిరేకిస్తున్నామని, బ్యాంకుణాలను ప్రయివేటీకరించరాదని, బ్యాంకులలో కొత్త నియమకాలను చేపట్టాలని, యన్.పి.ఎస్ ను రద్దు చేసి, ఓ.పి.ఎస్ ని తీసుకురావాలని, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయులని, ప్రభుత్వం ఐదు రోజుల పని దినాన్ని ఆమలు చేయులని, కస్టమర్స్ కు సర్వీస్ ఛార్మీలను తగ్గించాలని, డిపాజిట్ల మీదా వడ్డిరెట్లను పెంచాలని, మొండి బకాయిల వసుల్లకు ప్రభుత్వం కఠిన చర్యలకు తీసుకోవాలని తెలియుజేయడం.




ఈ కార్యాక్రమునికి వివిధ బ్యాంక్ సంఘాల నాయకులు రమణరాజు, శివారెడ్డి,పి.దర్శన్ సునిత, దర్శక, మురళి, శ్రీకాంత్ అరవింద్, అయే, వహిద్, పవన్, నవీన మొదలగువారు పాల్గోన్నారు.

## గురుపౌర్ణమికి ముస్తాబైన సాయిబాబా ఆలయాలు





యాడికి, జూలై 9 (అనంత ప్రభ)

నేడు గురు పౌర్ణమి సందర్భంగా యాడికి మండలంలోని రాయల చెరువు, నగరూరు మరియు మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయాలు ప్రత్యేక విద్యుత్ దీపాల అలంకరణలో, పూలతో ముస్తాబైనాయి. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరగనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. నేడు స్వామివారికి ప్రత్యేక అభిషేకాది పూజలు నిర్వహిస్తామని, స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని, భక్తులకు అన్నదానం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు

## నేడు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్



యాడికి, జూలై 9 (అనంత ప్రభ)

నేడు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతుందని, ఈ సమావేశంలో ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా పాల్గొనాలని యాడికి మండల విద్యాధికారి కాశప్ప తెలిపారు. ఈ సందర్భంగా కాశప్ప మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో విద్యార్థుల అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన విషయాలు చర్చించబడతాయని, ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల చదువు, ఇతర విషయాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని, ఈ సమావేశం విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి పాఠశాల విద్యను మెరుగుపరచడానికి ఉద్దేశించబడినదని, ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో కూడా ఈ సమావేశాన్ని నిర్వహిస్తారని , మీ పిల్లల విద్యాభివృద్ధి కోసం ఒకరోజు సమయం కేటాయించి ఈ సమావేశంలో పాల్గొనాలని తల్లిదండ్రులకు సూచించారు

## దేశానికి రాజైన ఒక గురువుకి శిష్యుడే



యాడికి, జూలై 9 (అనంత ప్రభ)

దేశానికి రాజైన ఒక గురువుకి శిష్యుడే అని మన పురాణాలు చెబుతున్నాయి. ఒక రాయిని అందమైన శిల్పంగా మార్చడంలో గురువు పాత్ర గొప్పది, గురువు అనుగ్రహంతో గురువు యొక్క అపారమైన జ్ఞానంతో ప్రపంచాన్ని జయించిన వ్యక్తుల గురించి పురాణాల్లో చరిత్రలో ఎన్నో ప్రస్తావనలు ఉన్నాయి. గురువులను, ఉపాధ్యాయులను, పెద్దలను పూజించే రోజును గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అని పిలుస్తారు. హిందువులు ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున గురు పౌర్ణమి జరుపుకుంటారు. ఈ రోజున గురుపూజోత్సవం జరిపి గురువులను సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటారు, గురువుల పట్ల అన్నివేళలా గౌరవం పాటిస్తున్నప్పటికీ నేడు వ్యాస మహాముని పుట్టినరోజు కావున ఈరోజు అంత ప్రాధాన్యతను సంతరించుకుంది. హైందవ సమాజంలో గురువుకు తల్లిదండ్రుల తర్వాత స్థానం దక్కింది. ఈ రోజున వారి వారి ఇష్టమైన అభిమానించే పెద్దలను గురువులను ఉపాధ్యాయులను పూజించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటే మంచిదని పురాణాలు చెబుతున్నాయి

## రైతులు పంటల బీమా చేయించుకోవాలి



యాడికి, జూలై 9 (అనంత ప్రభ)

యాడికి మండల రైతులు పంటల బీమా చేయించుకోవాలని యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ భారత ప్రభుత్వం సరికొత్త పంటల బీమా పథకం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పేరుతో రైతులు పంటల బీమా తీసుకోవడం చాలా ముఖ్యమని, ఇది ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోకుండా ప్రభుత్వం రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తోందని, ఖరీఫ్ సీజన్ 2025 గాను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పునర్ నిర్మించిన వాతావరణ పంటల బీమా అనే రెండు పథకాలను ప్రవేశపెట్టింది రైతులు గడువులోపు ఈ భీమాలను తీసుకొని పంట నష్టపోయినప్పుడు ఆర్థిక సాయం పొందవచ్చని రైతుకు ప్రీమియం భారాన్ని కూడా అతి తక్కువగా నిర్ణయించడం ఈ పథకంలోని ముఖ్యమైన మార్పుని, పంటలను పండించే రైతులందరూ కౌలు రైతులందరితో సహా ఈ పంటల బీమా పథకం కింద నమోదుకు అర్హులని గడువు తేదీలోగా బ్యాంకు రుణం పొందిన లేదా రుణం పొందని రైతులు కూడా నమోదు చేసుకొనవచ్చని తెలిపారు

## ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షు ప్రమాణ స్వీకారోత్సవం.



ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)

బీజేపి నూతన రాష్ట్ర అధ్యక్షులుగాపీవీయన్ మాధవ్ బాధ్యతలుచేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిజెపి గిరిజన రాష్ట్ర ఉపాధ్యక్షులు, మూడ్, కేశవ నాయక్, రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు, దేవానంద్ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనుముల వంశీకృష్ణ రాష్ట్ర, గిరిజన మోర్చానాయకులు, బొజ్జప్ప గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు, పొంగి రాజారావు తదితరులు పాల్గొన్నారు

అధ్యక్షుణ్ణి కలసి వారు అభినందనలు తెలిపారు.,

## నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు




యాడికి, జూలై 9 (అనంత ప్రభ)

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బుధవారం దేశవ్యాప్త కార్మికుల పిలుపులో భాగంగా యాడికి మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 చట్టాలను, నాలుగు లేబర్ కోడ్స్ గా తేవడం వలన కార్మికులు నిరసన తెలిపే హక్కు మరియు కనీస వేతనాలు మొదలైన వాటిని కోల్పోవడం జరుగుతుందని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం 26,000 చెల్లించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేట్ పరం చేయడం ఆపాలని, అంగన్వాడి ఆశ హమాలీ కార్మికుల పిఎఫ్ ఈఎస్ఐ గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించాలనే మొదలైన 17 డిమాండ్లతో సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బషీర్ అహ్మద్, ఏపీ చేనేత సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాయకుంట్ల మోహన్, సిఐటియు సీనియర్ నాయకులు పెద్దన్న, అంగనవాడి సిబ్బంది మహాలక్ష్మి, దేవి, జ్యోతి, జీనత్, పార్వతి మరియు సివిల్ సప్లై హమాలీ నాయకులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీల ధర్నాకు మద్దతు పలికిన ఏఐకేఎంఎస్




కూడేరు, జూలై 9 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై అఖిల భారత రైతు కూలీ సంఘం మద్దతుగా బుధవారం రోజున అంగన్వాడీ టీచర్స్ మరియు ఆయాలను కలుపుకొని అంగన్వాడి టీచర్ల యొక్క హక్కులపై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఒక అర్ధగంట పాటు ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం రాయుడు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం, మరియు కేంద్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల , అంగన్వాడి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అఖిల భారత రైతు కూలీ సంఘం కోశాధికారి రాయుడు హెచ్చరించారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రా, రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల యాప్లతో అంగన్వాడీ టీచర్లకు పని భారం పెరుగుతోందని పని భారం తగ్గించాలని అదేవిధంగా గత సంవత్సరకాలంగా అంగన్వాడి టీచర్ల పని బారం దృష్ట్యా అంగన్వాడీ టీచర్ల డిమాండ్లను తీర్చాలని పని భారం తగ్గించాలి , అన్ని యాప్లను కలిసి ఒకే యాప్ గా చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లగా మార్చాలని, టి ఏ టి ఏ డి ఏ ఇవ్వాలని గ్రాటిట్యూడ్ జీవో నెంబర్ 8 ని మార్చాలని, పెన్షన్ ,పిఎఫ్, ఐ.ఎస్.ఐ అమలు చేయాలని అదేవిధంగా కార్మికుల కోడును రద్దు చేయాలని బాల సంజీవని యాప్ లో మార్పులు చేపట్టాలని, అదేవిధంగా అంగన్వాడి టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించి అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ లీడర్లు రామాంజనమ్మ, పారిజాత, ఆశాబి, లీలావతి , గంగమ్మ , అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు

- బంగారుపాళ్యం ఘటనపై అనంత వెంకటరామిరెడ్డి స్పందన
- వైసీపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌ని ఖండిస్తున్నాం
- కూటమి పాలనలో రైతుల పరిస్థితి దయనీయం
- జగన్ ప్రజల్లోకి రాకూడదన్న లక్ష్యంతోనే వివాదాలు



అనంతపురం, జూలై 9 (అనంత ప్రభ)

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఖూనీ చేస్తున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల కష్టాలు తెలుసుకునేందుకు బుధవారం బంగారుపాళ్యం మార్కెట్‌కు వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెళ్లిన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలపై అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్‌కు ఉన్న బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు ప్రారంభం అయ్యాయని పేర్కొన్నారు. ధాన్యం రైతులు, పొగాకు రైతులు, మిర్చి రైతులు.. తాజాగా మామిడి రైతులు గిట్టుబాటు ధరలేక అల్లాడిపోతున్నారన్నారు. ఇలాంటి తరుణంలో మామిడి రైతులతో మాట్లాడేందుకు వైఎస్ జగన్ బంగారుపాళ్యంకు వెళ్తే వైసీపీ కార్యకర్తలు, రైతుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమన్నారు. లాఠీచార్జ్‌ను ఖండిస్తున్నామని తెలిపారు. పక్కా ప్లాన్‌తోనే ప్రభుత్వం, పోలీసులు జగన్ పర్యటనల్లో వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ వస్తున్నారని తెలియగానే రైతులు, వైసీపీ నాయకులను బెదిరించారని..నోటీసులు జారీ చేశారని తెలిపారు. సాక్షాత్తూ ఎస్పీ స్థాయిలో ఉన్న వ్యక్తి జగన్‌ను కలిస్తే రౌడీషీట్లు తెరుస్తామంటూ బెదిరించడం చూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. వైఎస్ జగన్ ప్రజల్లోకి రాకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం కావాలని వివాదాలు సృష్టిస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎవరూ ప్రశ్నించకూడదన్న ధోరణలో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎంత మందిపై కేసులు పెట్టినా ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు

## నాలుగు కోడ్ లను నిరసిస్తూ వివిధ సంఘా ల నేతలు ర్యాలీ



ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)

నాలుగు కోడ్ లను నిరసిస్తూ వివిధ సంఘా ల నేతలు ర్యాలీ చేసాయిఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి నాయుడు అంగన్వాడీ వర్కర్స్ అండ్ ఎల్పర్స్ యూనియన్ నాయకులు హమాలీ యూనియన్ నాయకులు పంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులను కాలరాస్తూ %ఎ%కార్మికుల చట్టాలను కుదించి వేసి నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు అందులో భాగంగానే అంగన్వాడీలకు ప్రైవేట్ కార్మికులకు ఔట్సోర్సింగ్ వర్కర్లకు కనీస వేతనాలు చట్టం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు రైతులకు నల్ల చట్టాలను తీసుకొచ్చి పరిశ్రమల పేరుతో అతి తక్కువ రేటుకు రైతుల భూములను ప్రైవేటీకరణ చేయడం జరుగుతుందన్నారు గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి వ్యవసాయ కార్మికులు పేదలకు ఉపాధి హామీ చట్టం ఒక వరం లాగ ఉన్నదన్నారు అలాంటి చట్టాన్ని తూట్లు పొడిచి అవినీతి అక్రమాల పేరుతో నిధులను తగ్గించి నెలలు తరబడి చేసిన పనులకు బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుంది అన్నారు

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్వి నాయుడు హమాలీ యూనియన్ నాయకులు గోపాల్ వ్యవసాయ కార్మిక సంగం నాయకులు మురళి వీరాంజనేయులు రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పంచాయతీ వర్కర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బాల్యంలో గర్భధారణ నివారిద్దాం : వైద్య అధికారి సర్దార్ వలి



ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)

కార్మిక వ్యతిరేక నాలుగు చట్టాలను రద్దు చేయాలని ప్రముఖ హై కోర్ట్ న్యాయవాది జీవీ కృష్ణ మూర్తి డిమాండ్ చేశారు

కార్పొరేట్ అనుకూల,భారత కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకముగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనకు ప్రముఖ హై కోర్ట్ న్యాయవాది జీ.వీ కృష్ణ మూర్తి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలను ప్రవేటీకరించడం ఔట్ సోర్సింగ్ క్యాజువల్ కార్మికుల విధానాలకు వ్యతిరేకముగా యజమానులకు అనుకూలముగా రూపొందించిన 4 కోడ్లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

ఈ చట్టాలు కార్మిక ఉద్యమాన్ని అణిచివేయ్యడానికి ఉద్దేశించినవని కృష్ణ మూర్తి ఆరోపించారు..

పనిగంటలు పెంపు, సామూహిక బేర సారల హక్కు హరణ,సమ్మె హక్కు కోల్పోవడం యాజమానుల కార్మికుల చట్టాల ఉల్లంఘనలకు నేరమయం చెయ్యడమే అవుతుందని ఆయన పేర్కొన్నారు.కార్మిక సంఘాల కార్యకలాపాలను నేరముగా చెయ్యడం సబబు కాదని అన్నారు.అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని తెలిపారు.మంజూరు అయిన ఉద్యోగాలను భర్తీ చేయాలని,క్రొత్త ఉద్యోగాలను సృష్టించాలని,ప్రభుత్వాన్ని లాయర్ కృష్ణ మూర్తి ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ అధికారులు




కూడేరు, జూలై 9 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కమ్మూరు, అరవకూరు మరియు కూడేరు గ్రామాల నందు బుధవారం రోజున పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కంది, వేరుశనగ, ఆముదము పంట పొలాలను సందర్శించడం జరిగినది ప్రస్తుతం వేరుశనగ పూత దశలో ఉన్నది కావున జిప్సం వేసుకోవాల్సిందిగా వేరుశనగ రైతులకు సూచించడం జరిగినది. అదేవిధంగా అన్నదాత సుఖీభవ కు సంబంధించిన అర్హుల జాబితా ప్రతి రైతు సేవ కేంద్రం నందు గల సిబ్బంది దగ్గర ఉన్నది ఇంకా ఎవరైనా అర్హత ఉండి జాబితాలో పేరు లేని రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి గ్రీవెన్స్ అందజేయవలసిందిగా రైతులకు సూచించడం జరిగినది.

## గర్భిణి లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి




అనంతపురం, జూలై 9 (అనంత ప్రభ)

గార్లదిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు .

ఈ సందర్భంగా ప్రతి నెల 9 మరియు 10 వ తేదీ లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో గర్భిణి మహిళల కోసం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృ అభియాన్ పథకం లో గర్భిణి మహిళలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను పరిశీలించారు అలాగే వైద్య సేవల రికార్డులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు అలాగే వైద్య సిబ్బంది కి పలు ఆదేశాలు , సూచనలు చేశారు , ముఖ్యంగా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న గర్భిణి లను గుర్తించి వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు తద్వారా సుఖప్రసవం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,అలాగే వైద్య సేవలు కోసం అధిక సంఖ్యలో వచ్చిన గర్భిణి ల తో వారికి అందుతున్న వైద్య సేవలను గూర్చి అడిగి తెలుసుకున్నారు .డి యం హెచ్ ఓ తో పాటు డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్ పాల్గొన్నారు .

## మంత్రులెవ్వరూ సంతృప్తికరంగా పనిచేయట్లేదని సీఎం వ్యాఖ్యలు



ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)

పనితీరు సంతృప్తికరంగా లేదంటే సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.మహిళా ఎమ్మెల్యేను వైసీపీ నేతలు కించపరిస్తే వెంటెనే ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి.ఆయన వ్యక్తం చేశారు.లిజరుగుతున్న పరిణామాలపై ప్రతి మంత్రీ అప్రమత్తంగా ఉండాలని హెచ్చ రించారు. ఏపీ మంత్రులందరికీ సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించామని తెలిపారు.నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని కితాబిచ్చారు.

చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారు.. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్లో స్వయంగా చదివి వినిపించారు ఇండోసోల్కి భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే జగన్.. అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని మండి పడ్డారు.వైసీపీ కుట్రలను ఎప్పటి కప్పుడు తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు

## బాల్యంలో గర్భధారణ నివారిద్దాం : వైద్య అధికారి సర్దార్ వలి



ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)

వజ్రకరూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష కార్యక్రమం వైద్య అధికారి డాక్టర్ సర్దార్ వలి డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రికార్డులు వివరాలు నమోదు చేశారు. వైద్య అధికారి మాట్లాడుతూ... గర్భవతులకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించామన్నారు. గర్భిణీ స్త్రీలకు ఉచితంగా పరీక్షలు భరోసా సమగ్రమైన మరియు నాణ్యమైన ప్రసవ సంరక్షణను అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎంపీహెచ్ఈఓ గురుప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లలిత , ఏఎన్ఎంలు సుకన్య, ఎం.ఎల్.హెచ్.పీలు, అమృత, సుదమాధురి, అనురాధ, నిర్మల, భారతి, ఆశా కార్యకర్తలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షు ప్రమాణ స్వీకారోత్సవం.



ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)
బీజేపి నూతన రాష్ట్ర అధ్యక్షులుగాపీవీయన్ మాధవ్ బాధ్యతలుచేపట్టారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రమాణ స్వీకారోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.
ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిజెపి గిరిజన రాష్ట్ర ఉపాధ్యక్షులు, మూడ్, కేశవ నాయక్, రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షులు, దేవానంద్ గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనుముల వంశీకృష్ణ రాష్ట్ర, గిరిజన మోర్చానాయకులు, బొజ్జప్ప గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు, పొంగి రాజారావు తదితరులు పాల్గొన్నారు

## నేడు ప్రభుత్వజూనియర్ కళా శాలలోమెగా పేరెంట్స్ -టీచర్స్ మీటింగ్



ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొంటారు. తల్లి దండ్రులు పెద్ద ఎత్తున హాజరు కావాలని అధ్యాపకులు ఓ ప్రకటన లో డిమాండ్ చేశారు.




## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించిన వైసీపీ నాయకులు




ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)
అన్ని పాపాలకు బాధ్యుడు ప్రధాని నరేంద్ర మోడీ అని సీపీఎం నాయకులు విరుపాక్షి ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ ర్యాలీ నిర్వహించారు.
వజ్రకరూరు మండల కేంద్రంలో బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తి సమ్మె ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ దగ్గర నుండి గాంధీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ అవార్డు గ్రహీత ఎంపీ మల్లికార్జున ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు.
.రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరుపాక్షి మాట్లాడుతూ... ఈ పాపాలన్నిటికీ ప్రధాన బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రధానమంత్రి మోడీదే. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణల పేరుతో కేంద్ర విద్యుత్ చట్టానికి సవరణలకు పూనుకున్నది నిబంధనలు మార్చేసింది దేశంలోని ప్రతి వినియోదారుడికి స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్రాలను ఆదేశించింది. విద్యుత్ రంగం మొత్తాన్ని ప్రైవేటు సంస్థలకు ద్వారా దత్తం చేయాలని ముఖం జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులు అప్పులు ఎర్ర చూపించి లొంగదీసుకున్నది గత వైసిపి ప్రభుత్వం గుడ్డిగా సంతకాలు పెట్టింది వాటిని మార్చుతామని అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అదే దారిలో నడుస్తుందని, గతంలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని చెప్పిన తెలుగుదేశం నేతలు నేడు మీటర్లు బిగించాలని ఆదేశాలు ఇవ్వడం మోసపూరితం అని అన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలి. పాత కార్మిక చట్టాలు కొనసాగించాలి. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి. పని గంటలు పెంచడం కాదు కనీస వేతనాలు పెంచాలి. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, అప్కాస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సురేష్, సిఐటియు అంజి, కసాపురం రమేష్, అంగన్వాడి కార్యకర్తలు సువర్ణమ్మ , హెలిన రాణి, నాగమణి, జానకి, మధ్యాహ్న భోజనం కార్మికులు రంగమ్మ, చాబాల సుధాకర్, హమాలీ కార్మికులు కమలపాడు పెద్దన్న, వెంకటేష్, షేక్షావలి, చంద్రశేఖర్, మా భాష, సత్యసాయి కార్మికులు లాలు స్వామి, తదితరులు పాల్గొన్నారు

## తల్లికి వందనం డబ్బులు అందిందా. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఎమ్మెల్యే కాలవ ఆరా



ఉరవకొండ, జూలై 9 (అనంత ప్రభ)
ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఏమేరకు చేరుతున్నాయో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్వ-యంగా లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటున్నాడు. సుపరిపాలనలో తొలి యేడాది కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన కనేకల్ మండలం గరుడచేడు గ్రామంలో పర్యటించారు.. ఇంటింటికి వెళ్లి పింఛన్, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం తదితర పథకాలపై ఆరా తీస్తున్నారు. లబ్ధిదారులు ఎవరైనా తమకు అందలేదని చెబితే.. వెంటనే సంబంధిత అధికారులతో అందుకు కారణాలపై ఆరాతీస్తున్నారు. నిజమైన లబ్ధిదారులు సాంకేతిక, ఇతరత్ర కారణాలతో అందకపోతే వెంటనే వారికి తదుపరి తప్పకుండా అందాలని అక్కడికక్కడే ఆదేశిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలమేరకు అందుకుంటే ఆ విషయాన్ని వివరిస్తున్నారు. సుపరిపాలనతో చేపట్టిన పథకాలు గురించి ప్రచురించిన కరపత్రాలను ప్రజలకు అందచేస్తూ... పేదరికంలేని సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలియచేస్తున్నారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వాన్ని ఆదరించాలని, ఆశీర్వదించాలని వి

## గ్యాస్ సిలిండర్ పేలి బంకు దగ్ధం... పరామర్శించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, జూలై 9 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని శెట్టూరు మండలం యాటకల్లు గ్రామంలో అర్ధరాత్రి సమయంలో సిలిండర్ పేలి హెూటల్ నిర్వహించుకుంటున్న బంకు దగ్ధమైంది విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు కాలిపోయిన బంకును పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పి వెంటనే డీఎస్పి గారికి ఫోన్ చేసి జరిగిన ఘటనపై ఆర్డిఓ గారితో కలసి విచారించి బాధితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశించారు సిలిండర్ ఘటన బాధితులకు అక్కడే పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు

## లక్ష్మంపల్లిలో ఘనంగా ముగిసిన మొహరం వేడుకలు



కళ్యాణదుర్గం, జూలై 9 (అనంత ప్రభ)
కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని లక్ష్మంపల్లి. చెర్లోపల్లి పలు గ్రామాల్లో మూడు రోజుల నుంచి మొహరం వేడుకలు ఘనంగా నిర్వహించారు కుల మతాలకు అతీతంగా జరిగే మొహరం వేడుకలు హిందూ ముస్లింల అనే భేదభావం లేకుండా స్నేహ ఆత్మీయ బంధంతో ఈ మొహరం వేడుకలు ప్రతి ఏటా క్రమం తప్పకుండా జరుగుతున్న ఈ మొహరం పండుగకు చుట్టుపక్కల గ్రామాల నుంచేకాకుండా ఆంధ్ర తో పాటు కర్ణాటక ప్రాంత భక్తాదులు కూడా బంధుమిత్రులతో హాజరై పీర్ల స్వాములకు మొక్కుబడిగా ఉన్న భక్తులు చక్కెర చదివింపులతో పాటు వెండి ఆభరణాలను పీర్ల స్వాములకు సమర్పించి
మొక్కులు తీర్చుకొంటున్నారు పీర్ల స్వాములు జలధి కార్యక్రమంతో తప్పెట్లు మేళతాళాలతో ఊరేగింపు కార్యక్రమం జరిగి సాయంత్రం జలధి కార్యక్రమంతో మొహరం వేడుకలు ఘనంగా ముగించారు ఈ కార్యక్రమం వేడుకల్లో గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ తండ్రి పూజారి సిద్ధప్ప శెట్టూరు మండల జనసేన నాయకులు లక్ష్మణ్ యువకులు ప్రసాద్ ఓబన్న మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ హెచ్ విరుపాక్షి యర బోరేపల్లి శంకర్ వసూర విలేఖరి జయరాములు తదితరులు పాల్గొన్నారు

## ఆర్డీటీ సమస్యపై ముఖ్యమంత్రిని అడ్డుకుంటాం.. సాకే హరి



కొత్తచెరువు, జూలై 9 (అనంత ప్రభ)
ఆర్డీటీ సమస్యపై ముఖ్యమంత్రిని కలవనీయకపోవడం చాలా అన్యాయమని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి మండిపడ్డారు. బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి వినతి పత్రం ఇవ్వడానికే అనుమతించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్డీటీ పరిక్షన జేఏసీ ఆధ్వర్యంలో మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ముఖ్యమంత్రిని కలచేందుకు అనుమతి కల్పించాలని గత ఐదు రోజుల క్రితమే కోరమన్నారు. కలెక్టర్ ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం బాధ కలిగించిందన్నారు. ముఖ్యమంత్రి గారు ఎమ్మెల్యేలతో మాత్రమే ఆర్డీటీ ఆర్డిటి సమస్య చర్చిస్తారా..? బాధితులు,లబ్ధిదారులు ఎస్సీ ఎస్టీలతో అర్జీ స్వీకరిస్తే జరిగే నష్టమేమిటో అన్నారు. ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా పేద ప్రజల కోసం అనేక సేవలు చేసిన ఆర్డీటీని అనేక ఇబ్బందులు గురి చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఆర్డీటీకి వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ చేయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వములో పరదాలు,ఆంక్షలు అడ్డంకులు అరెస్టులు ఉండనే ఉండవని గొప్పలు చెబుతూనే పేదల ఆర్డీటీ అంశంపై అర్జీ ఇస్తామంటే అనుమతించకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో ఉన్నది డబ్బులు ఇంజన్ సర్కారే కదా ఆర్డీటీ గురించి ఎందుకు మాట్లాడలేకపోతున్నారో పేద ప్రజలకు కచ్చితంగా సమాధానం చెప్పి తీరాల్సిందే అన్నారు. రేపు ముఖ్యమంత్రి పర్యటనలో ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ సమక్షంలో సేవ్ ఆర్డీటీ అంటూ వినతి పత్రం ఇవ్వాలనుకున్నామని ఆపాలని చూస్తే ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకోవడానికి సిద్ధపడతామన్నారు. అందుకోసం కొత్త చెర-ువులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు గురువారం 10 గంటలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలు ఆర్డీటీ లబ్ధిదారులు వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు సోదన పల్లి రామాంజనేయులు. ఎమ్మెస్ ఎఫ్ రవి. దళిత సమైక్య నారాయణ. సమతా సైనిక్ దళ్ సుగమంచి శ్రీనివాసులు. జై భీమ్రావు పార్టీ ఊటుకూరు నాగరాజు. అంబేద్కర్ సేన గోపాలకృష్ణ,శశి ధర్. జేఏసీ నాయకులు రామకృష్ణ. రాకెట్ల. సూర్యనారాయణ. నరేంద్ర. అనిల్. మూర్తి. శంకర్ తదితరులు పాల్గొన్నారు

## తొలి అడుగులో ఎమ్మెల్యే సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు



కళ్యాణదుర్గం, జూలై 9 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆదేశాలతో ప్రతి గ్రామంలోనూ ఇంటింటికి వెళుతూ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ పోతున్న తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఆమెలినేని సురేంద్రబాబు బుధవారం బ్రహ్మసముద్రం మండలం లోని పాల వెంకటాపురం సంత కొండాపురం ఎర్రడికెరా తదితర గ్రామాల్లో పర్యటన కు వెళుతున్న ఎమ్మెల్యేకు పల్లె పల్లెలోనూ మహిళలు గ్రామస్తులు హా-రతులిచ్చి పూలమాలలతో ఘన స్వాగతం పలుకుతున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం మోసపూరిత మాటలు చెప్పి కేవలం బటన్లు మాత్రం నొక్కడం తప్ప మరి ఏమి చేయలేదని ఒక్క నీటి ప్రాజెక్టు కూడా పనులు చేయలేదని గత ఐదేళ్లు బి టి పి కాల్వపనులలో గంపెడు మట్టి కూడా తీయకుండా ఎక్కడికక్కడ నాశనం చేశారని ఎద్దేవా చేశారు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు భవిష్యత్తుకు గ్యారెంటీ అని ఎన్నికల ముందు చెప్పిన హామీలు అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ల పెంపు ఉచిత గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం అమలు చేసి నిరూపించుకున్నారన్నారు వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ గ్రామాల్లోకి వెళుతున్నారని ప్రజలు అలాంటి వారి మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఇక రంగయ్య ఏకంగాఎంపీ నిధులనే దుర్వినియోగం చేశారన్నారు తల్లికి వందనంలో ఒక్కో ఇంట్లో ఐదారుగు రు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం అందజేశామని అదే జగన్ ప్రభుత్వంలో ఇంట్లో ఒకరికి మాత్రమే ఇచ్చారని మహిళలు బహిరంగంగా చెబుతూ మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలియజేశారు ఈ నెలలోనే రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమ చేయడం జరుగుతుందన్నారు ఇంకా ఎక్కడైనా పథకాలు అందకుండా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కూడా అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు అధికారులకు సూచించారు ఎర్డికెరా గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి ప్రీ ప్రైమరీ పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే సురేంద్రబాబు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు







## ఈ 5 ఆసనాలతో మీ లివర్ సేఫ్..



లివర్ ఫెయిల్ అయితే, మన బాడిలో చాలా పనులు జరగవు. ఫ్యాటి లివర్స్, లివర్ ఫైబ్రోసిస్, హెపటైటిస్, లివర్ ఫెయిల్యూర్, లివర్ క్యాన్సర్ వంటి సమస్యల నుండి కూడా రక్షించడం కూడా చాలా ముఖ్యం. దీనికి మంచి ఫుడ్ తీసుకోవడం, హైడ్రేటెడ్‌గా ఉండం, మంచి నిద్రతో పాటు యోగాసనాలు కూడా హెల్ప్ చేస్తాయి. అవేంటంటే..

బాలాసన..

బాలాసనం.. ఇది చేయడం వల్ల వల్ల లివర్‌కి హెల్ప్ అవుతుంది. ఎలా చేయాలంటే...

ముందుగా మీ వెన్నెముకని స్ట్రెయిట్‌గా పెట్టి మోకాళ్ళపై కూర్చోవాలి. రెండు తొడలు ఛాతీకి త-గిలేలా నెమ్మదిగా శర్రీరన్ని ముందుకు వంచాలి. తల మోకాళ్ళని దాటి నేల తాకే వరకూ ముందుకు వంగండి.
తర్వాత రెండు చేతులను కాళ్ళకు ఇరువైపులా నిటారుగా చేసి నేల వైపు చూడండి.
20 నుంచి 25 సెకన్ల పాటు ఈ పొజిషన్‌లో ఉండండి. తర్వాత సాధారణ స్థితికి రావాలి. కొన్ని సెకన్ల తర్వాత మళ్ళీ ఇలానే చేయండి. ఇలా రోజుకి 5 సార్లు చేయండి.

అనులోమ, విలోమ ప్రాణాయామం..

ప్రాణాయమం కూడా చాలా హెల్ప్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా అనులోమ్, విలోమ ప్రాణాయామం చేయాలి. ఇందులో ముక్కుని ఓ వైపు మూసి శ్వాసన పీల్చి, కాసేపు పట్టుకుని మరో వైపు కూడా ఇలా చేయండి. ఎలా చేయాలంటే..

ముందుగా పద్మాసనంలో కూర్చోండి.
రెండు చేతులను మోకాళ్ళపై ఉంచండి. కుడి బొటన వేలితో కుడి ముక్కు రంధ్రాన్ని గట్టిగా పట్టుకుని ఎడమ ముక్కు రంధ్రం ద్వారా గాలి పీల్చాలి.
5 నుంచి 10 సెకన్ల పాటు ఇలా శ్వాసను పీల్చండి. తర్వాత బొటనవేలుని కుడి నాసికా రంధ్రానికి పైన వదలండి. దాని ద్వారే శ్వాస వదలండి. తర్వాత ఎడమ ముక్కు రంధ్రాన్ని మధ్య వేలితో గట్టిగా మూయాలి.
10 నుంచి 15 సెకన్ల పాటు ఇలానే చేయండి.

ధనురాసనం..

ధనురాసనం.. వంగిన విల్లు లాంటి ఈ పోశ్చర్ లివర్‌కి చాలా మంచిది. మీ కడుపు నేలను తాకేలా నేలపై పడుకోండి. కాళ్ళని కొద్దిగా దూరంగా పెట్టి చేతులు శరీరం వైపులా ఉంచండి.

మీ చేతలతో పాదాలను పట్టుకుని సున్నితంగా పట్టుకోండి. ఇప్పుడు గాఢంగా పీల్చి ఛాతీ, కాళ్ళని పైకి ఎత్తండి.
మీరు ఎంతసేపు వీలైతే అంతవరకు ఇలానే ఉండండి.
తర్వాత మెల్లిగా సాధారణ స్థితికి రండి. ఈ ఆసనంతో ఊపిరితిత్తులు, కాలేయానికి చాలా మంచిది. కాలేయ పనితీరు కూడా పెరుగుతుంది.

అథోముఖ స్వనాశన..


ముందుగా నిలబడాలి.
ఆ తర్వాత మెల్లిగా చేతలని వంచుతూ మీ శరీరాన్ని త్రిభుజాకారంలో ఉండేలా చూసుకోండి. ఇప్పుడు నెమ్మదిగా తలని పైకి ఎత్తండి. మోకాళ్ళని కొద్దిగా వంచి కాళ్ళని బయటికి చాచాలి. శ్వాస తీసుకుంటూ వదలండి.

నవాసన..

ముందుగా చాప మీద నేరుగా పడుకోండి. రెండు చేతులని పక్కకి ఆనించి పెట్టండి. దీర్ఘంగా శ్వాసని పీలుస్తూ వదలండి. ఒకేసారి కాళ్ళు, శరీర భాగాన్ని నడుముపైకి ఎత్తండి.
పెల్విస్ మాత్రమే నేలపై ఉండేలా చూసుకోండి.
తర్వాత నెమ్మదిగా రెండు చేతులని పైకెత్తి మోకాళ్ళ మధ్య నిటారుగా ఉండాలి.
దీనిని చేయడం వల్ల శరీరంలోని కండరాలన్నీ ఫ్లెక్సీబుల్‌గా మారి. కడుపు ప్రాంతంలో ఫోకస్ చేయడం వల్ల లివర్‌కిచాలా మంచిది. ఈ పొజిషన్‌లో 5 నిమిషాలు ఉండాలి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యాడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com